క్లుప్తంగా

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

కాజీపేట అర్బన్ : మామునూర్ 11 కేవీ సబ్ స్టేషన్ పరిధిలో శనివారం ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు సబ్ స్టేషన్‌లో మరమ్మతుల్లో భాగంగా విద్యుత్ అంతరాయం ఉంటుందని వరంగల్ డీఈ మల్లికార్జున్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సబ్ స్టేషన్ పరిధిలోని మామునూర్, కుమారపల్లి, డెయిరీఫారం ప్రాంతాల్లో విద్యుత్ అంతరాయం ఉంటుందని తెలిపారు.

నియామకం


అంబాల ప్రశాంత్

నయీంనగర్: క్రిష్టియన్ కౌన్సిల్ సౌత్ ఇండియా ప్రెసిడెంట్‌గా డాక్టర్ అంబాల ప్రశాంత్ ని యమితులయ్యారు. 30 డిసెంబర్ 2024న జరిగిన కౌన్సిల్ మీటింగ్‌లో సౌత్ ఇండియా ప్రెసిడెంట్, తెలంగాణ–ఆంధ్రప్రదేశ్ ఇన్‌చార్జ్‌గా ఎన్నుకున్నారు. అలాగే జాతీయ అధికార ప్రతినిధిగా కూడా నియమితులయ్యారు. ఈ సందర్భంగా ప్రశాంత్ మాట్లాడుతూ క్రైస్తవ సమాజం ఎదుర్కొంటున్న సమస్యలకు అండగా ఉంటానని, తన నియామకానికి సహకరించిన కౌన్సిల్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

మిత్రులకు అండగా ఉంటాం



హసన్‌పర్తి : మిత్ర మండలి సొసైటీ సభ్యులకు అండగా ఉంటామని ఆ సంఘం అధ్యక్షుడు పావుశెట్టి శ్రీధర్ అన్నారు. సొసైటీ సిల్వర్ జూబ్లీ వేడుకలను పురస్కరించుకుని సభ్యులకు 10 గ్రాముల బంగారు నాణేన్ని అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో శ్రీధర్ మాట్లాడుతూ రానున్న రోజుల్లో సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో సొసైటీ ప్రధాన కార్యదర్శి చకిలం రాజేశ్వర్‌రావు, కోశాధికారి పావుశెట్టి వెంకటేశం, సభ్యులు పాల్గొన్నారు.

కలెక్టర్‌ను కలిసిన ట్రస్మా ప్రతినిధులు



ఖిలా వరంగల్: వరంగల్ జిల్లా కలెక్టర్ సత్యశారదను శుక్రవారం వడుప్సా, ట్రస్మా కార్యవర్గ ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్‌కు వారు పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కలిసిన వారిలో వడుప్సా, ట్రస్మా జిల్లా అధ్యక్షుడు అంకటి వీరస్వామి, ట్రస్మా గౌరవ అధ్యక్షుడు అడెపు శ్యామ్, జిల్లా ప్రధాన కార్యదర్శి బిల్లా రవి, కోశాధికారి ఠాగూర్ జ్ఞానేశ్వర్‌సింగ్, జిల్లా సలహాదారులు కోడెం శ్రీధర్, ఖిలా వరంగల్ మండల అధ్యక్షుడు ముక్కెర రవీందర్, క్రాంతికుమార్, సతీష్‌మూర్తి, మోహన్, సుగుణాకర్ పాల్గొన్నారు

జాతీయస్థాయి పోటీలకు రిషివర్ధన్



కాజీపేట అర్బన్ : హంటర్‌రోడ్డులోని తేజస్వి పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థి జట్టి రిషివర్ధన్ జాతీయస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల యాజమాన్యం రేవూరి భగవాన్‌రెడ్డి, అన్నారెడ్డిలు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. డి సెంబర్7, 8 తేదీల్లో నిజామాబాద్ జిల్లా ఆ ర్మూర్‌లో నిర్వహించిన రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొని ఉత్తమ ప్రతిభను కనబర్చారు. జనవరి 5 నుంచి 9వ తేదీల్లో మహారాష్ట్రలోని జ లాన్‌లో నిర్వహించే జాతీయస్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. జిల్లా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ కార్యదర్శి రాజేందర్, పాఠశాల ఉపాధ్యాయులు రిషివర్ధన్‌ను అభినందించారు.

మన్మోహన్‌సింగ్ గొప్ప దార్శనికుడు



కేయూ క్యాంపస్: మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్‌సింగ్ గొప్ప దార్శనికుడు అని వరల్డ్ పీస్ ఫెస్టివల్ సొసైటీ బాధ్యులు కొనియాడారు. శుక్రవారం కే యూలోని ఎకనామిక్స్ విభాగంలోఆ సొసైటీ అధ్యక్షుడు ప్రొఫెసర్ సురేష్‌లాల్ అధ్యక్షతన మన్మోహన్‌సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సొసైటీ చైర్మన్ మహ్మద్ సిరాజుద్దీన్, ప్రధాన కార్యదర్శి శ్రీపాద సుధాకర్‌రావు, కోశాధికారి డాక్టర్ పి. విష్ణువర్ధన్, బాధ్యులు పాల్గొన్నారు.

జాడలేని ఫాగింగ్

- 39 డివిజన్‌లో దోమల స్వైరవిహారం
- విషజ్వరాల బారిన పడుతున్న ప్రజలు
- పట్టించుకోని బల్దియా అధికారులు

ఖిలా వరంగల్ : వరంగల్ 39వ డివిజన్ పరిధిలో ఫాగింగ్ జాడలేదు. పగలు, రాత్రి తేడా లేకుండా దోమలు కొట్టి చంపుతున్నాయి. దీంతో విషజ్వరాల బారిన పడుతున్నామని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బల్దియా అధికారుల నిర్లక్ష్యం సిబ్బంది అలసత్వం కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది. ప్రధానంగా పట్టణంలోని విద్యానగర్, ఏకశిలా నగర్, కాశికుంట, సాకరా శి కుంట, లక్ష్మీనగర్ తదితర కాలనీల్లో దోమల నివారణకు చర్యలు లేవని స్థానిక ప్రజలు చెబుతున్నారు. రెండేళ్లుగా ఫాగింగ్ మాటే లేదు. చీకటిపడితే కంటి మీద కునుకులేకుండా చేస్తున్నాయని వాపోతున్నారు. వీటిని అదుపు చేయకపోవడంతో డెంగీ, మలేరియా, వంటి విషజ్వరాలు వెంటాడుతున్నాయని బాధితులు వాపోతున్నారు. విద్యానగర్ కాయితబ్రాహ్మణ వీధిలో ఖాళీ ప్రదేశాలు ఎక్కువగా.. డ్రెయినేజీల్లో చెత్తచెదారం నుంచి దుర్వాసన వెదజల్లుతున్నాయి. ఇప్పటికైనా బల్దియా కమిషనర్ స్పందించి సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని, 39వ డివిజన్ పరిధిలో ఫాగింగ్ చేసి ప్రజలను విషజ్వరాల బారి నుంచి కాపాడాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.


ఏకశిలానగర్‌లో డ్రెయినేజీలో పేరుకుపోయిన చెత్తాచెదారం

వర్గీకరణ జరిగేంత వరకు పోరాడుతాం

- ఎంఎస్‌పీ జాతీయ నాయకుడు రవి

హన్మకొండ అర్బన్ : రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ వర్గీకరణ జరిగే వరకు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చేలా పోరాడుతామని ఎంఎస్‌పీ జాతీయ నాయకుడు పుట్ట రవిమాదిగ, ఆదివాసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యాప అశోక్ తెలిపారు. శుక్రవారం హనుమకొండలోని ఎస్టీ బాయ్స్ హాస్టల్‌లో ఆదివాసీ విద్యార్థులతో వారు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్గీకరణ జరిగినప్పుడే ఎస్సీ, ఎస్టీలలో ఉన్న భిన్న జాతులు రిజర్వేషన్ ఫలాలు అంది అభివృద్ధి చెందుతారన్నారు. ఈనెల 8న మహబూబాబాద్‌లో ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ ఆధ్వర్యంలో మేధావులు, తదితరులు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ ఉద్యమానికి పూర్తి మద్దతు తెలుపుతూ సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆదివాసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి చందా మహేష్, రాష్ట్ర కార్యదర్శి ఇరుప సురేందర్, వరంగల్ జిల్లా నాయకులు మణిశర్మ, పాణి, నరేష్, పాణికుమార్, సాయి పాల్గొన్నారు.


మాట్లాడుతున్న రవిమాదిగ, అశోక్

పీఆర్‌టీయూటీ క్యాలెండర్ ఆవిష్కరణ


కాళోజీసెంటర్ : పీఆర్‌టీయూటీ క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ సత్యశారద


హన్మకొండ అర్బన్ : క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ ప్రావీణ్య

కాళోజీ సెంటర్ : పీఆర్‌టీయూటీ వరంగల్ జిల్లా శాఖ నూతన సంవత్సర క్యాలెండర్‌ను వరంగల్ కలెక్టర్ డాక్టర్ సత్యశారద దేవి తన చాంబర్‌లో ఆవిష్కరించారు. కార్యక్రమంలో పీఆర్‌టీయూటీ అధ్యక్షురాలు కొలిపాక సంగీత, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా నాయకులు సురేష్, ప్రతిభా రెడ్డి, పర్వతగిరి మండల అధ్యక్షుడు రాజు, ప్రధాన కార్యదర్శి రాజ్‌కుమార్, రామపర్తి మండల అధ్యక్షుడు నవీన్‌కుమార్, సునీల్ పాల్గొన్నారు.

హన్మకొండ అర్బన్ : తెలంగాణ పంచాయతీరాజ్ మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘం హనుమకొండ జిల్లా శాఖ– 2025 సంవత్సర క్యాలెండర్‌ను శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టర్, జెడ్పీ ప్రత్యేకాధికారి పి.ప్రావీణ్య కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె పంచాయతీరాజ్ ఉద్యోగులకు నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ విద్యాలత, సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కోడం రవి, చాట్ల రవికుమార్, ఉపాధ్యక్షులు సునీల్‌కుమార్, జాయింట్ సెక్రటరీలు పల్లవి, రమేష్, కోశాధికారి ఎండీ ఖాజా ఇక్బాల్, ఆర్గనైజింగ్ సెక్రటరీలు ఎం.కరుణకుమారి, సిహెచ్ వేణుగోపాల్, రాష్ట్ర కౌన్సిలర్లు ప్రవీణ్, జయరాం, తదితరులు పాల్గొన్నారు.

టీచర్ల సమస్యల పరిష్కారానికి కృషి

- ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి

విద్యారణ్యపురి: ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం హనుమకొండలో ఎస్‌టీయూ ఉపాధ్యాయ సంఘం రూపొందించిన నూతన సంవత్సరం డైరీని, క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఎస్‌టీయూ రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి డాక్టర్ ఎ.సదయ్య, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు రవి మాట్లాడుతూ ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు శాపంగా మారిన సీపీఎస్‌ను రద్దు చేయాలన్నారు. పెండింగ్ డీఏలపై ఎమ్మెల్యే ఇతర సమస్యలపై సానుకూలంగా స్పందించారు. కార్యక్రమంలో ఎస్‌టీయూ హనుమకొండ జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు కె.రాంబాబు, వి.రాంబాబు వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజు, రెండు జిల్లాల బాధ్యులు విద్యాసాగర్, తిరుపతి, పరమేశ్వర్, వీరప్రతాప్, శివకోటి, బాబు, మహేందర్, రవీందర్, తదితరులు పాల్గొన్నారు.


డైరీ, క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి

సంక్షిప్త సమాచారం

సుఖసంతోషాలతో జీవించాలి



కాజీపేట అర్బన్ : సర్వమానవాళి సుఖసంతోషాలతో జీవించాలని మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్ తెలిపారు. హనుమకొండ బాలసముద్రంలోని బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం అజ్మీర్ ఖాజా గరీబ్ నవాజ్ రహమతుల్లా అలయ్ దర్గాకు వినయ్‌భాస్కర్ గిలాఫ్‌ను అందజేసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.

ప్రభుత్వ భూములను సర్వే చేయాలి

ఖిలా వరంగల్: ఉర్సుగుట్ట శివారు 355 సర్వే నంబర్‌లోని ప్రభుత్వ భూములను సర్వే చేసి హద్దులు, బోర్డు ఏర్పాటు చేయాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి షేక్ బాషుమియా కోరారు. శుక్రవారం తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్ రమేశ్‌కు వినతిపత్రం అందజేసి మాట్లాడారు.

కొనసాగుతున్న సమ్మె

విద్యారణ్యపురి : తమకు పే స్కేల్ వర్తింపచేయాలని, రెగ్యులరైజ్ చేయాలని, వివిధ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సమగ్రశిక్ష ఉద్యోగులు సమ్మెను కొనసాగిస్తున్నారు. దీక్షలు శుక్రవారంతో 29వ రోజుకు చేరుకున్నాయి. దీక్షల్లో ఆయా ఉద్యోగుల సంఘం వరంగల్, హనుమకొండ జిల్లాల అధ్యక్షులు దొనికల శ్రీధర్‌గౌడ్, ఎండీ షఫీ, ఉద్యోగులు పాల్గొన్నారు.

భవన నిర్మాణ పనులు ప్రారంభం

ఖిలావరంగల్ : పడమరకోటలో కాకతీయ మిత్ర మండలి ఆధ్వర్యంలో రూ.50లక్షలతో చేపట్టిన నూతన భవన నిర్మాణానికి పనులు శుక్రవారం ప్రారంభమయ్యాయి. ముఖ్యఅతిథులుగా స్థానిక కార్పొరేటర్ బైరబోయిన ఉమ, బార్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు జీవన్‌గౌడ్ హాజరై కొబ్బరికాయ కొట్టి భవన నిర్మాణ పనులను ప్రారంభించారు.

రక్షిత్‌ను అభినందించిన కడియం



హన్మకొండ చౌరస్తా : ఆడుకోవాల్సిన వయస్సులో పేపర్‌బాయ్‌గా పనిచేస్తున్న విద్యార్థిని స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అభినందించారు. శుక్రవారం రక్షిత్ పుట్టిన రోజు సందర్భంగా విద్యార్థికి కొత్త బట్టలు, పుస్తకాలు కొనుక్కోవడానికి నగదు అందజేసి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు.

దిష్టిబొమ్మ దహనం

కేయూ క్యాంపస్ : మేడ్చల్ జిల్లాలోని గుండ్ల పోచంపెల్లి కండ్లకోయలోని సీఎంఆర్ కళాశాలలో హాస్టల్ విద్యార్థినులు వాష్‌రూమ్, బాత్‌రూమ్‌లలో వీడియోలు రికార్డు చేయటంపై నిరసన తెలిపారు. పీడీఎస్‌యూ కేయూ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం హనుమకొండలోని యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల వద్ద సీఎంఆర్ కళాశాల యాజమాన్యం దిష్టిబొమ్మను దహనం చేసి ఆ కళాశాల యాజమాన్యానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

ఎంజీఎం ఇన్‌చార్జ్ సూపరింటెండెంట్‌ను కలిసిన నేతలు



ఎంజీఎం : ఎంజీఎం ఇన్‌చార్జ్ సూపరింటెండెంట్ కిశోర్‌ను హనుమకొండ జిల్లా టీఎన్జీవోస్ అధ్యక్షుడు ఆకుల రాజేందర్ ఆధ్వర్యంలో నాయకులు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించి పూల బొకే అందజేశారు. కలిసిన వారిలో సంఘం జిల్లా కార్యదర్శి సోమన్న, కోశాధికారి రాజేష్, కేంద్ర సంఘ కార్యదర్శి రామునాయక్ ఉన్నారు.

ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలి

కేయూ క్యాంపస్ : నిత్య జీవితంలో విద్యుత్‌తో ముడిపడి ఉంటుందని అలాంటి పవర్ వినియోగంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని యూనివర్సిటీ ఆర్ట్స్‌అండ్ సైన్స్ కాలేజి ప్రిన్సిపాల్ ఆచార్య ఎస్.జ్యోతి అన్నారు. శుక్రవారం కళాశాలలో ఫిజిక్స్ విభాగం ఆధ్వర్యంలో విద్యుత్ ఆదా అనే అంశంపై నిర్వహించిన సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు.

గుర్తుతెలియని మృతదేహం లభ్యం

ఖిలా వరంగల్ : వరంగల్–కాజీపేట రైల్వే స్టేషన్ మధ్య డౌన్ లైన్ పక్కన చెట్లలో కుళ్లిపోయి, పురుగులు పడి గుర్తు తెలియని మృతదేహం లభ్యమైంది. మృతుడు సుమారు 35 నుంచి 40 ఏళ్ల వయసు ఉంటుందన్నారు. వైట్ కలర్ లోయర్ ప్యాంట్, రెడ్ కలర్ టీషర్ట్ ధరించి, ఎత్తు 5 5 కలిగి ఉన్నాడు. అతని వద్ద ఎలాంటి ఆధారాలు లభించలేదు. మృతదేహాన్ని శుక్రవారం మధ్యాహ్నం ఎంజీఎం ఆస్పత్రికి తరలించి మార్చురీలో భద్రపర్చామని జీఆర్పీఎఫ్ పోలీసులు తెలిపారు. ఎవరైన గుర్తిస్తే 94415 57232, 87126 58585 నంబర్లకు సమాచారం అందజేయాలని సీఐ సురేందర్ తెలిపారు.

కార్మికులకు రూ.26 వేల వేతనం ఇవ్వాలి

హన్మకొండ చౌరస్తా: మున్సిపల్ కార్మికులకు నెలకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, స్థానిక సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 4,5వ తేదీల్లో జీడబ్ల్యూఎంసీ ఎదుట 48 గంటల పని బంద్, దీక్షలకు సిద్ధమైనట్లు సీఐటీయూ మున్సిపల్ యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బరుపట్ల మహేష్, టీ.ఉప్పలయ్య తెలిపారు. శుక్రవారం కరపత్రాలను ఆవిష్కరించారు.

సుబేదారిలోని పాఠశాలలో..


కేయూ ఎస్‌డీఎల్‌సీఈ వద్ద..


కాళోజీసెంటర్ : టీచర్లను సన్మానిస్తున్న హెచ్‌ఎం. ఉపాధ్యాయులు


సావిత్రిబాయి పూలేకు ఘన నివాళి

గొప్పపోరాట స్ఫూర్తి, మార్గదర్శి, మొట్టమొదటి మహిళా టీచర్ సావిత్రిబాయిపూలే అని నేటితరం ఆమెను స్ఫూర్తిగా తీసుకోవాలని పలువురు కోరారు. శుక్రవారం సావిత్రిబాయి పూలే జయంతి వేడుకల్లో పూలే దంపతుల విగ్రహాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ సావిత్రి బాయిపూలే జయంతిని పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించిందన్నారు. కుల వివక్ష, కుల అసమానతలపై సావిత్రిబాయి పూలే చేసిన పోరాటం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమని, ఆమె ఆశయాలను సాధించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. కార్యక్రమాల్లో ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి, వీసీ ప్రతాప్‌రెడ్డి, భోగేశ్వర్, అధికారులు, అధ్యాపకులు, ఉపాధ్యాయులు, పార్టీల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

– సాక్షి, నెట్‌వర్క్


కేయూ క్యాంపస్ : సావిత్రిబాయి పూలే చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న వీసీ ప్రతాప్‌రెడ్డి, రిజిస్ట్రార్


న్యూశాయంపేట : సీపీఎం కార్యాలయంలో..


వరంగల్ చౌరస్తా : టీచర్లను సన్మానిస్తున్న టీపీసీసీ కార్యదర్శి మీసాల ప్రకాశ్


హన్మకొండ అర్బన్ : నివాళులర్పిస్తున్న రెడ్‌క్రాస్ పాలకవర్గ సభ్యులు


కాజీపేట : కాజీపేటలో..


ఖిలావరంగల్ : మధ్యకోటలో అధ్యాపకురాళ్లు, టీచర్లను సన్మానించిన ప్రిన్సిపాల్ సత్యనారాయణ


కాజీపేట అర్బన్ : నిట్‌లో


హసన్‌పర్తి:మహిళా ఉపాధ్యాయులను సన్మానిస్తున్న స్థానికులు


హన్మకొండ కల్చరల్ : నివాళులర్పిస్తున్న ప్రొఫెసర్ భూక్య బాబురావు


కాజీపేట రూరల్ : సావిత్రిబాయిపూలే జయంతిలో పాల్గొన్న రైల్వే ఓబీసీ నాయకులు


వరంగల్ లీగల్ : నివాళులర్పిస్తున్న వరంగల్, బార్ అసోసియేషన్ల బాధ్యులు, న్యాయవాదులు


నయీంనగర్ : బీఆర్‌ఎస్ పార్టీ ఆధ్వర్యంలో..

సంఘ సభ్యుల అభివృద్ధికి కృషి



రామన్నపేట : సంఘంలో ప్రతి సభ్యుడి అభివృద్ధికి కృషి చేస్తామని పద్మజ్యోతి పరస్పర సహాయక సహకార పరపతి సంఘం అధ్యక్షుడు చిప్ప వెంకటేశ్వర్లు తెలిపారు. శుక్రవారం సంఘం 38వ మహాసభ నగరంలోని కొత్తవాడలో పద్మశాలి వెల్ఫేర్ ట్రస్ట్ భవన్‌లో నిర్వహించారు. అనంతరం సంఘం నూతన కమిటీ ఎన్నికలను ఎన్నికల అధికారులు శ్రీనివాస్, లింగమూర్తి అధ్వర్యంలో నిర్వహించారు. అధ్యక్షుడిగా తిరిగి చిప్ప వెంకటేశ్వర్లు ఎన్నిక కాగా, కార్యదర్శిగా వలుస వెంకటస్వామి, ఉపాధ్యక్షులుగా సంపత్, దాసరి భాస్కర్, సహాయ కార్యదర్శిగా ఆడెపు రవి, కోశాధికారిగా సాంబయ్య, సహా య కోశాధికారిగా లక్ష్మీనారాయణ, డైరెక్టర్లు ఎన్నికయ్యారు.

హామీని నిలబెట్టుకోవాలి


సమావేశంలో మాట్లాడుతున్న సతీశ్

కేయూ క్యాంపస్: కాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొఫెసర్ల సమస్యల పరిష్కారానికి సీఎం దృష్టికి తీసుకెళ్తానన్న ఉన్నత విద్యామండలి చైర్మన్ తన హామీని నిలబెట్టుకోవాలని కేయూ కాంట్రాక్టు అధ్యాపకుల సంఘం కో ఆర్డినేషన్ కమిటీ బాధ్యులు డాక్టర్ బి.సతీశ్, డాక్టర్ మాదాసి కనకయ్య, డాక్టర్ సాదు రాజేష్ డిమాండ్ చేశారు. శుక్రవారం కేయూలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడు తూ రాష్ట్రంలోని యూనివర్సిటీల కాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొఫెసర్లను రెగ్యులరైజ్ చేయాలని ఇటీవల హైదరాబాద్‌లోని రాష్ట్ర ఉన్నత విద్యామండలి వద్ద ఆందోళన చేయగా రాష్ట్ర ఉన్నత విద్యామండలి చై ర్మన్ హామీ మేరకు ఆందోళన విరమించామన్నారు. యూనివర్సిటీల్లో గత 20 ఏళ్లుగా కాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొఫెసర్లుగా పనిచేస్తున్నామన్నారు. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కాలేజీల్లోని కాంట్రాక్టు అధ్యాపకులను రెగ్యులరైజ్ చేసిందన్నారు. రెండు దశాబ్దాలుగా కాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొఫెసర్లుగా విధులను నిర్వర్తిస్తున్న వారికి న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. కాంట్రాక్టు అధ్యాపకుల సంఘం బాధ్యులు సత్యజాల, రఘువర్ధన్‌రెడ్డి, సూర్యనారాయణ, చంద్రశేఖర్, వెంకటేశ్వర్లు, చందులాల్ పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ పాటించాలి


మాట్లాడుతున్న ఎంవీఐ కిశోర్‌బాబు

హన్మకొండ చౌరస్తా: ప్రతి విద్యార్థి ట్రాఫిక్ నియమ, నిబంధనల గురించి అవగాహన కలిగి ఉండాలని మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్ కిశోర్‌బాబు సూచించారు. హనుమకొండ రెడ్డికాలనీలోని ప్రోగ్రెస్ హైస్కూల్‌లో శుక్రవారం విద్యార్థులు, తల్లిదండ్రులకు రోడ్డు భద్రత–ట్రాఫిక్ నిబంధనలు అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంవీఐ ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ ట్రాన్స్‌పోర్ట్ ఆఫీసర్ వేణుగోపాల్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో హెచ్‌ఎం మల్లాడి ప్రభాకర్‌రెడ్డి, డైరెక్టర్ ఆశీష్‌రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ ముదిరి నాగరాజు, అసిస్టెంట్ ఎంవీఐలు శ్రావ్య, ఉదయ్ పాల్గొన్నారు.